# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 14 ఏప్రిల్ 2024 | పేజీలు 11


# అరణ్యంలో మూగరోదన



నీటి జాడలేక విలవిల్లాడుతున్న జీవాలు

నెర్రలు చీలిన గుంటలు...ప్రాణాలు విడుస్తున్న జంతువులు

కనికరం లేని అధికారుల నిర్లక్ష్యమే జంతువుల పాలిట శాపాలు

దొరవారిసత్రం,మేజర్ న్యూస్

భానుడు ప్రచండుడై భగ భగ లాడుతుంటే...అడవులు విలవిల మంటున్నాయి..అటవీ ప్రాంతంలో ఉన్న నీటి వనరులు ఇంకిపోవడంతో ప్రాణులు దాహార్తిని తీర్చుకునేందుకు పడరానిపాట్లు పడుతున్నాయి. మూగజీవుల దప్పికను తీర్చాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గుంటలు నెర్రలు చీలుతున్నాయి... ఫలితంగా జీవాలు గొంతు తడి తీర్చుకునేందుకు జనావాసాల్లోకి వస్తూ ప్రాణాలను వదులుతున్నాయి... ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి నీటి వనరుతలను పెంపొందించాలని జంతుప్రేమికులు కోరుతున్నారు.

వేసవి తీవ్రత ప్రజలతోపాటు, ఆడవి జీవాలను సైతం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. వాతావరణంలో ఉష్ణోగ్రత శాతం40 డిగ్రీల నుండి48 డిగ్రీల వరకు నమోదువుతుంది. ప్రజలు వేసవి తాపానికి గురవుతుంటే, అడవిలో సంచరించే మూగజీవాలైన జంతు జాతులకు అవసరమైన త్రాగునీటి వనరులు అందుబాటులో లేక పలు సమస్యలతో ప్రాణాలు పోగొట్టు కొని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ క్రమం లోనే తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల అభయారణ్యంలో సంచరిస్తున్న జింకలకు, అడవి పందులకు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తినట్లుగా కనిపిస్తోంది. నేలపట్టు పక్షుల కేంద్రం సుమారు 458.92 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటయింది. దీని పరిధిలో ఓ మోస్తరు దట్టమైన అడవి పలు రకాల అడవి జంతువులకు ఆవాస ప్రాంతంగా ఉంది. ఈ విస్తీర్ణానికి ప్రహరీ గోడ నిర్మించి పలు రకాల జింకలు, అడవి పందులు, కుందేళ్లు వంటివి సంచరిస్తుంటాయి. వీటి దాహార్తికై కృత్రిమంగా నేలపట్టు వై లైఫ్ అధికారులు 2023 ఏడాదినా కాంపా అను పథకం ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి 5 నీటి నిల్వల నిర్మాణాలు ( గుంటలు ) ఏర్పాటు చేశారు.

మిగతా 3లో




నీరు లేక ఎండిపోయిన నీటి గుంటలు

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తా

గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్



టీడీపీ అభ్యర్థి థామస్‌కు హారతులు ఇస్తున్న మహిళలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరులో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి ఒక్కసారి తనని గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. శనివారం వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ పరిధిలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో థామస్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, దీనిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపిస్తే జీడి నెల్లూరు ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. 3లో..

# ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ఓటేయండి

కిలివేటి సంజీవయ్య, మద్దెల గురుమూర్తి... తొలిరోజు ప్రచారంలో కదం తొక్కిన వైఎస్సార్సీపీ శ్రేణులు ...జన జాతర గా కురుగొండ గ్రామం.



ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి చేయలేదని ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం సుమారు రూ.6 వేల కోట్ల రూపాయలతో గ్రామ సచివాలయాలు నిర్మించి ప్రజల ముంగిటకే అన్ని సేవలు అందించడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. అలాగే సంజీవయ్య మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజల కోసం నిలబడ్డామని, మృత్యువును సైతం ఎదుర్కొన్నామని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రైతులకు కనీస గిట్టుబాటు ధర కూడా రాలేదని ఈరోజు రైతులు తమ ధాన్యాన్ని 22 వేల నుండి 24 వేల వరకు అమ్ముకుని సంతోషంగా ఉన్నారని తెలియజేసారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి ఇప్పటి తమ ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని, సూళ్లూరుపేట శాసనసభ్యుడిగా సంజీవయ్యని తిరుపతి ఎంపీగా గురుమూర్తిని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్య వైశ్యు లు ఆదరించండి

# అండగా ఉంటా

తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి గురుమూర్తి

**గూడూరు రూరల్.మేజర్‌న్యూస్**

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధర్ లను ఆశీర్వదించండి అండగా ఉండి, అభివృద్ధికి పాటుపడతామని తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పేర్కొన్నారు.

మిగతా 2 లో

# ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**

ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా బుధవారం 11వ వార్డు నుండి 15వ వార్డ్ వరకు ఎన్నికల ప్రచారం శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నిర్వహించారు, 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 6వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో

# భూమన కుటుంబం గుప్పెట్లో తిరుపతి

స్వచ్ఛమైన పాలన కోసం జనసేనకు ఓటేయ్యండి : ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు



ప్రచారంలో పాల్గొన్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

భూమన కరుణకర్ రెడ్డి కుటుంబం గుప్పెట్లో తిరుపతికి చిక్కుకుందని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్యేగా, టిటిడి ఎక్స్ ఆఫిసియో మెంబర్ గా, టిటిడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి, భూమన్ అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా

మిగతా 2 లో

ఇంటర్ ఫలితాలలో

# శ్రీ వివేకానంద విద్యార్థులు విజయ కేతనం

వివరాలు 2 లో



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# భూమన కుటుంబం గుప్పెట్లో తిరుపతి



అధికారాలు చెలాయిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారని చెప్పారు. అలాగే కరుణాకర్ రెడ్డి సోదరుడు భూమన సుబ్రమణ్యం రెడ్డి శ్వేతా డైరెక్టర్ పని చేస్తున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. తిరుపతిలోని 38,39 డివిజన్లలో ప్రచారం నిర్వహించగా సాయంత్రం 40,41 డివిజన్ లలో ఇంటింటి ప్రచారాన్ని ఆరణి శ్రీనివాసులు చేశారు. కపిలతీర్థం రోడ్డులో జరిగిన ప్రచారంలో బీజేపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ పాల్గొన్నారు. టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీ పుష్పవతి యాదవ్ నేతృత్వంలో ప్రచారం జరిగింది. 4వ డివిజన్ లలో ప్రజలు హారతులు ఇస్తూ ఆరణి శ్రీనివాసులకు ఘన స్వాగతం పలికారు. సింగాలగుంటలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఎ ండను సైతం లెక్క చేయకుండా ఆరణి శ్రీనివాసలు ప్రచారం నిర్వహించారు. అధికారన్ని మొత్తం తన చేతుల్లోకి తీసుకున్న కరుణాకర్ రెడ్డి నగరంలో చేయని అక్రమం అంటూ లేదని ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి నిరంకుశ వైఖరిని ఐదేళ్ళుగా భరించిన ప్రజలు నెలరోజుల్లో తగిన బుద్ధి చెబుతారని ఆరణి శ్రీనివాసులు హెచ్చరించారు. స్వచ్ఛమైన పాలనకు తెలుగుదేశం,బిజెపి బలపరుస్తున్న జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ కు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి పలువురు యువకులు జనసేనలో చేరారు. టిడిపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, మం దలపు మోహన్ రావు, చినబాబు, సూర్యకుమారి, నిరం జన్ నాయుడు, కెవి రమణల తోపాటు బిజెపి నాయ కులు జనార్ధన్ రెడ్డి, మోహన్, రుద్ర, ప్రసాద్, నాగ రాజు, జనసేన నాయకురాలు వినూత, కీర్తన నేతలు చంద్రబాబు, అనంద్, చందు, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

### గోమాత పూజతో

## సర్వదోషాల నివారణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**సకల దేవతల నిలయం, సర్వాభిష్టాలకు మూల దేవత గో మాత అని అలాంటి గోమాతను పూజిస్తే సర్వ దోషాలు నివారణ అవుతాయని శ్రీ శనీశ్వర క్షేత్ర ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. శనివారం రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శ్రీ శనీశ్వర స్వామికి తైలాభిషేకం, సుగంధ ద్రవ్యాలు పంచామృతంతో అభిషేకాలు, శని దోష నివారణ పూజలు, నవగ్రహ దోష నివారణ పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం గోమాతకు వచ్చిన భక్తులచే ప్రత్యేక పూజలు అర్చకులు చేయించారు. గోమాతను భక్తులందరూ మూడు ప్రదక్షిణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజ చేశారు. ఆలయ ఆవరణలో వెలిసి ఉన్న అభయహస్త ఆంజనేయ స్వామికి తమలపాకుల మాలతో విశేషాలు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు. నవగ్రహ శని దోష నివారణార్థం గణపతి హెూమం, శని హెూమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదాన విత రణ కార్యక్రమం జరిగింది.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వీడ్కోలు పలికిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్" ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు కలసి ఘనంగా వీడ్కోలు పలికా రు. దానికి ముందు పవన్ కళ్యాణ్ ఎన్నికల నేప థ్యంలో ఇరువురు నేతలు రాజకీయ సమీకరణాలు సమాలోచనలు చేయడం జరిగింది. ఎన్ డీఏ లో ని మిత్ర పక్షాల అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేయాలని కోలా ఆనంద్ ని పవన్ కళ్యాణ్ కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీ నర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, యువమోర్చా జిల్లా సెక్రటరీ సజ్జా హరీష్, గిరిధర్ సా యి, శ్యామ్ కుమార్, నాని పాల్గొన్నారు.

# జీడి నెల్లూరులో టిడిపిని గెలిపించండి-దగ్గుమల్ల

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:2024 సార్వత్రిక ఎన్నికల్లో గంగాధర నెల్లూరుకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఆ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లకు దిశా,నిర్దేశం చేశారు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు. శనివారం చిత్తూరులోని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి కార్యాలయంలో దగ్గుమల ప్రసాదరావు గంగాధర నెల్లూరు నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తామంతా పనిచేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోరి రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలపై జీడి నెలలు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యకర్తలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తనతో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ



కార్యక్రమంలో పెనుమూరు టిడిపి మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, టిటిసి రాష్ట్ర కార్యదర్శి లోకనాథ నాయుడు, చిత్తూరు జిల్లా పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు అరుణ, టిడిపి మహిళా నాయకురాలు ఇందిరమ్మ, ఎస్ఆర్ పురం టిడిపి మండల అధ్యక్షుడు జయ శంకర్ నాయుడు, పాలసముద్రం టిడిపి మండల అధ్యక్షుడు రాజేంద్ర, కార్వేటి నగరం టిడిపి మండల అధ్యక్షుడు చంగల్రాయ యాదవ్, గంగాధర నెల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు, టిడిపి జిల్లా కార్యదర్శులు రాజశేఖర్ నాయుడు, రెడ్డప్ప, శ్రీధర్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ న్యాయం




కోట, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని విద్యానగర్, చెందోడు ప్రాంతాలలో వాకా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ ప్రసంగిస్తూ.. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యక్షుడు పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి ,బాలసుబ్రమణ్యం యాదవ్, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, బీసీ నాయకులు తీగల సురేష్ బాబు ,కోట ఎంపీటీసీ సురేష్, మస్తాన్ భాష, నెల్లూరు మోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి ,శ్రీనివాస కరస్పాండెంట్, సురేందర్ రెడ్డి,బిజెపి నాయకులు రమేష్ బాబు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ వివేకానంద విద్యార్థులు విజయ కేతనం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**ఇంటర్ ఇడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అన్ని విభాగంల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల కరెస్పాండెంట్ మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడులు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో లాక్షయా 463,కావ్య463,బాలు462,హర్షిత461,సింధు జా 461,భావన460, బైపిసి విభాగంలో గాయత్రి419, శైలు 415, సాయి కిషోర్410, నిర్మల కుమార్ 409, రూఫినా403, సిఈసి విభాగంలో 480, హర్షవర్ధన్ 463, లోమిత454, ధనుశ్రీ444, కీర్తన431 ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి నందు తరుణ్ కుమార్ 990, హర్షవర్ధన్ 986, పావని985, సుధా985, పూజిత 984, బైపిసి విభాగంలో భవ్యశ్రీ 974, ఏంజిల్ 967, కావేరి963,



మేనకా మెర్లిన్ 955, సిఈసి విభాగంలో లక్ష్మి సాహితీ 931, జశ్వంత్ 924, ఖాదీర్ విలాన్ 911 ఉత్తమ ఫలితాల సాధనలో నిరతరం కృషి చేసిన అధ్యాపకులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడు ప్రిన్సిపాల్ రవీంద్రరారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

మొదటిపేజీతరువాయి....

## ఆర్య వైశ్యు లు ఆదరించండి...అండగా ఉంటా

శుక్రవారం రాత్రి గూడూరు పట్టణంలోని జిఎస్టి రాయల్ కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు రాయకుండా నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా వైసిపి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ రాష్ట్ర సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ కన్వీనర్ విజయ మోహన్ రెడ్డి, గూడూరు పట్టణ రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి నాంన నాగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో కృష్ణపట్నం పోర్టు వరకు సుమారు 3000 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల్లో నిలిచిపోయారు అన్నారు. మీ ఇంట్లో అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న మగాడు దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆత్మీయ సభకు అధ్యక్షత వహించిన వైసిపి ఆర్యవైశ్య నాయకులు వాయుగుండ్ల నాగరాజు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఐకాన్ గా జి ఎస్ రాయల్ దాతృత్వంతో నిర్మించిన టవర్ క్లాక్ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాదరావు దాతల నుండి నిధులు సహకరించి వారి కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం ఆర్యవైశ్యులను కించపరిచారున్నారు. ఇప్పటికైనా జి ఎస్ రాయల్ జ్ఞాపకార్థం వారి పేరును టవర్ క్లాక్ కు ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్యులు సమిష్టిగా కోరారు. స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కచ్చితంగా పేరు ఉండేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు వాయుగుండ్ల సుధాకర్ రావు, నాయకులు చోళవరం గిరి, అన్నం మురళీధర్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి

నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. శ్రీకాళహస్తి పట్టణం,14వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు కాపిరాల శ్రీనివాస్ జెట్టి ఈరోజు ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య,జనార్ధన్ రావు జై పవర్,పగడాల రాజు,వయ్యాల కృష్ణారెడ్డి,చిట్టివేలు జయగోపాల్, తిరుకాల మల్లికార్జున గౌడ్,మాబాషా, లతా,కొల్లూరు హరి నాయుడు, కంట ఉదయ్ కుమార్,సేన్నీరు కుప్పం శేఖర్, రమేష్, గురు నాగరాజు, పూలస్వామి స్వర్ణమూర్తి, ప్రభాకర్,గరికపాటి చంద్ర, సిద్ధులు గారి మురళి, చింతామణి పాండు, మాలతి,రవి ,సౌరైయ్య,కిరణ్,నాజర్,కమలమ్మ, జలగం కిషోర్, సుబ్బా రాయులు ,కిరణ్,కొల్లూరుజయ,సుశీల,రూపేష్,సరళ, సున్ని,అబ్బాయా ,శ్రీనివాస్,గణేష్,ముని రెడ్డి, ముని రామయ్య, సూర్య ప్రకాష్,రవి, వెంకట రావు, గాంధి,నరేష్, గురు మూర్తి,శరవణ,పుష్ప,పురుషోత్తం గౌడ్, వేలూరు రమేష్, రఫీ, మున్రెడ్డి, నాగూర్, కలేష, అసెన్, సత్య నారాయణ జెట్టి,,పత్తి, మల్లి,షణ్ముగం,శ్రీను జెట్టి,రమేష్,అస్లాం, సాగిరా బి, షర్మిల తాగూర్, చంద్ బాషా,శిరజ్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సిరాజ్ భాష,కొండు గారి క్రిష్ణ కుమార,రాము గుప్త,చంద్ర రాజు, రమప్రభ, భాస్కర్ ముదిరాజ్,గోరా,పుట్టాం రాజ ముద్ధిరాజ్, మున్నా, జయా శ్యామ్,పులిరామచంద్ర, పుట్ట హరినాథ్,పూడి రవి,ఫజల్, మురళీ యాదవ్, కుందు గారి విజయ్,భాస్కర ముదిరాజ్, శివ కుమార్ యాదవ్, పసల సురేష్, హంస మనోహర్, కొట్టే శరవణ,లక్ష్మీపతి, వినాయక,యనదయ్య, ఉత్తరాజి శరవణ,జంలేష్, షఫీ, మాతయ్య, సందీప్ రెడ్డి,పటాన్ ఫరీద్ చంద్ర, ముని రెడ్డి,ఆశ కిరణ్,మస్తాన్,ధన,శరవణ,జబ్బార్, మధు రెడ్డి, అల్తాఫ్,జిలానీ,పంతులు,తేజ,ప్రభాకర్,రాజు, పుష్ప లతా,మాధవి, ధనలక్ష్మి, ఆక్స్ఫర్డ్ మధు, సుబ్బారెడ్డి, రమణయ్య నాయుడు, డి ల్లిబాబు, మురళి,సుందరేష్, బుడ్డా కిషోర్,మహేష్,హరి, కొట్టే నరేష్,నందా, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్**:తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఏపీ హైకోర్టు జడ్జి సత్తి సుబ్బారెడ్డి., తిరుపతి కలెక్టర్ ప్రవీణ్ కుమార్., లెఫ్టినెంట్ జెనరల్ ఏకేసింగ్లు ,తెలంగాణ బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తా


ప్రచారం నిర్వహిస్తున్న డా.థామస్

పది సంవత్సరాలుగా శాసనసభ్యులుగా, డిప్యూటీ సీఎం గా కొనసాగిన నారాయణస్వామి జీడీ నెల్లూరు నియోజకవర్గానికి ఏమీ చేయలేదని విమర్శించారు. నియోజకవర్గంలో పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన అన్నారు. వెదురు కుప్పం మండల ప్రజలు కష్టాలను గుర్తించానని వాటిని పరిష్కరించే మార్గంలో అడుగులు వేస్తానని ప్రజలకు తెలియజేశారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో అందరి సహకారంతో విజయం సాధించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయనున్నట్లు ఆయన రెండు పర్యాయాలు నారాయణ స్వామికి ఓట్లు వేసినప్పటికీ తమ గ్రామానికి తాగునీరు అందించడం లేదని తిరుమలయ్య పల్లి పంచాయతీ ప్రజలు విన్నవించడం మినరల్ వాటర్ ట్యాంకును ఏర్పాటు చేపించి ప్రతి కుటుంబానికి మినరల్ వాటర్ సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, రోడ్లు బాగు చేయించే బాధ్యత తను తీసుకోనున్నట్లు థామస్ వెదురుకుప్పం మండలంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటన్నిటిని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయగానే పరిష్కరించనున్నట్లు తెలియజేశారు.రెంటాలు చేను గ్రామానికి చెందిన వెంకట రమ ణారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. తిరుమలయ్య పల్లి పంచాయతీలో ఎలు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి థామస్ కు అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. జీడి నెల్లూరు ని యోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, మ ండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, తిరుమలయ్య పల్లి మాజీ సర్పంచ్ మొగులయ్య, మండల టిడిపి నాయ కులు దేవరాజుల నాయుడు, జై చంద్ర, చంగ్రా యి రెడ్డి, బి ఎం రవి, మనోహర్ నాయుడు, ప్రకాష్ నా యుడు, చిరంజీవి నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, చిరంజీవి, చంద్రారెడ్డి, బా లాజీ నాయుడు, లోకనాథ్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ప్రచారం నిర్వహించిన కురుగొండ్ల


ప్రచారంలో పాల్గొన్న కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి మేజర్ న్యూస్ ...** ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి మున్సిపాల్ పరిధిలోని 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం బాగుండాలంటే 2014 లో ఎలాగైతే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశీర్వదించారో అలాగే రేపు జరగబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ఆశీర్వదించి రాష్ట్ర బావిష్యత్తుని కాపాడాలని కురుగొండ్ల రామకృష్ణ కోరారు.వెంకటగిరి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమార్తె కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియని కూడా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజలను కోరారు. 2014 లో తాము అధికారంలో ఉన్న సమయంలో ఎస్ సి కాలనీలలో కోట్ల రూపాయల నిధులతో వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థలను నిర్మించామని కురుగొండ్ల అన్నారు. రేపు నూతనంగా ఏర్పడే మా ప్రభుత్వంలో కాబోయే ఎమ్మెల్యే కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ, నేను ఇద్దరం వెంకటగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుతామని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజలకు హామీ ఇచ్చారు.

## నేడు శ్రీకాళహస్తికి వైఎస్ షర్మిలారెడ్డి రాక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదివారం శ్రీకాళహస్తికి రానున్నట్లు ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఉదయం 9గంటలకు శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండు కూడలిలో గల భారత రాజ్యాంగ నిర్మాల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని రాజేష్ నాయుడు తెలిపారు. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా శ్రీకాళహస్తి పట్టణంలో భేరివారిమండపం వద్దకు వైఎస్ షర్మిలారెడ్డి చేరుకుంటారన్నారు. అక్కడ ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభలో షర్మిల ప్రసంగిస్తారన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో పాటు శ్రీకాళహస్తి పరిసర ప్రాంత వాసులు ఈ సభకు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పెద్ద కన్నలి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో ఆ గ్రామ యువత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువత శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంగా ఉన్నారని ప్రపంచంలో అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని ఆయన మహోన్నత వ్యక్తి, అందరివాడు అన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## టైలర్ల అభివృద్ధికి కృషి

**శ్రీకాళహస్తి,మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం టైలర్స్, టైలర్ సంఘం నాయకులు ఊరందూరు గ్రామంలో టైలర్ కుటుంబ సభ్యు లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం టైలర్ల అభి వృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులు రెడ్డి, టైలర్స్ బొజ్జల సుధీర్ రెడ్డిని గజ మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకా ళహస్తి నియోజకవర్గం టైలర్లు టైలర్ల సంఘం నా యకులు పాల్గొన్నారు.


బొజ్జలను సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా వేద విజ్ఞాన పీఠాల స్నాతకోత్సవం


పట్టా అందుకున్న వేద విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ అనుబంధమైన ధర్మగిరి, నల్లగొండ పీఠాలు స్నాతకోత్సవం శనివారం కులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ధర్మగిరి ప్రిన్సిపాల్ బ్రహ్మశ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ ధర్మగిరి పాఠశాల 140 సంవత్సరాల క్రితం ప్రారంభమైందన్నారు. ఇప్పటికే 129సం స్నాతకోత్సవాలు నిర్వహించామని, వేద విశ్వవిద్యాలయంతో పూర్తి స్థాయిలో అనుసంధానం తర్వాత జరుగుతున్న మొదటి స్నాతకోత్సవంఅని తెలిపారు. నల్గొండ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వేణుగోపాల్ మాట్లాడుతూ 2013లో నల్లగొండలో వేద విజ్ఞాన పీఠం ప్రారంభించామని, నేడు రెండో స్నాతకోత్సవాన్ని జరుగుతున్నామని తెలియజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వేద విద్య వ్యాప్తికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 151 పాఠశాలలకు నిధులు ఇస్తున్నట్లు అలాగే 33 విద్యాలయాలని టిటిడి పోషిస్తున్నట్లు వేద విద్యలను పరిక్షించడం వాటిని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా వాటిని అభ్యసించిన వేద విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయ కులపతులు రాణీ సదాశివ మూర్తి మాట్లాడుతూ తితిదే ఆరు వేద విజ్ఞాన పీఠాల్ని పోషిస్తుందని, ఈ వేద విజ్ఞాన పీఠాల్ని ప్రస్తుతం వేద విశ్వవిద్యానికి అనుసంధానం చేసామని తెలిపారు. వేదాన్ని భారతీయ సనాతన ధర్మ వ్యాప్తిని ప్రపంచంలో సాటాలని పిలుపునిచ్చారు. ధర్మగిరి పాఠశాలలో విద్యను అభ్యసించిన 55 మంది విద్యార్థులకు నల్లగొండ పాఠశాలలో విద్యను అభ్యసించిన 19 మంది విద్యార్థులకు పట్టా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, అకాడమిక్ డీన్ బ్రహ్మశ్రీ గోళీ సుబ్రహ్మణ్య శర్మ, సంయోజకులు డా.ముప్పి పవన్ కుమార్ శర్మ, డా.గంజాం రామకృష్ణ,పీఆర్వో డా.టి బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థి అధునాతన ఆటోమేటిక్ విద్యుత్ గంట వితరణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరందూరు గ్రామంలో 6 నుంచి 10 వ తరగతి వరకు చదువుకున్నాడు. కూనాటి హేమ కుమార్. తాను ఐదు సంవత్సరాలు చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో తల్లిదండ్రులు ఇచ్చిన చిన్నపాటి మొత్తాలను పొదుపు చేసి 8000 వేలు రూపాయలతో పాఠశాలకు ఒక అధునాతన ఆటోమేటిక్ విద్యుత్ గంటను వితరణగా అందించాడు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి పాఠశాలలు వదిలి వెళుతున్నటువంటి సమయంలో పాఠశాలకు తన గుర్తుగా ఈ అధునాతన ఆటోమేటిక్ విద్యుత్తు గంటను వితరణగా ఇచ్చాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులలో ఇలాంటి సేవా గుణం


ఆటోమేటిక్ విద్యుత్ గంటను అందచేస్తున్న దృశ్యం

అలవడడం చాలా ప్రశంసనీయమని, ప్రతి విద్యార్థి తాను చదువుకున్న పాఠశాలకు ఈ విధంగా ఏదో ఒక సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురేష్, శాంతి, మల్లికార్జున, శ్రీనివాసులు, రజియా, హిమబిందు మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులాల్లో ఇంటర్ ప్రవేశ పరీక్షకు 290 మంది హాజరు


ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:-** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల గురుకుల కళాశాలలైన మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ఇంటర్ విద్య ప్రవేశానికి శనివారం ఇంటర్ సెట్ పరీక్షలు దొరవారిసత్రం గురుకులంలో జరిగింది. ఈ ప్రవేశ పరీక్షకు రాష్ట్రంలో ఉన్న 18 గురుకులాల్లో ఇంటర్ ప్రవేశానికి 290 మంది విద్యార్థిని విద్యార్థులు పలు జిల్లాల నుండి హాజరయ్యారు. స్థానిక ప్రిన్సిపాల్ తిరుపతయ్య విద్యార్థులకు పరీ క్ష విధానంపై పలు సూచనలు చేశారు. అవసరమైన అన్ని వసతులు కల్పించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణ చీఫ్ అధికారిగా వెంకటగిరి గురు కుల కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగయ్య పర్యవేక్షించారు. ఈ పరీక్షా కేంద్రాన్ని, జరుగుతున్న తీరును, విద్యార్థులకు ఏర్పాటు చేసిన పరీక్ష సౌకర్యాలను తిరుపతి జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, ఏ జి ఓ అప్పారావు, పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి,స్థానిక ప్రిన్సిపాల్, చీఫ్ లతో చర్చించారు. పరీక్ష కేంద్రంలో ఎస్సై తిరుమల రావు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వేసవి కావడంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు త లెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా వైద్య సిబ్బంది అవసరమైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, పలు రకాల మందులతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎం శ్రావణి, కళాశాల స్టాఫ్ నర్స్ మౌనిష, రెడ్డమ్మ, ఆశ మంజుల హాజరయ్యారు.

## అరణ్యంలో మూగరోదన

వర్షాకాలం ఈ గుంటల్లో చేరిన నీరు ఆ అడవిలో సంచరించే పలు రకాల జంతువుల దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడేవి. అయితే నేడు అడవి ప్రాంతంలో అక్కడక్కడ నిర్మించిన నీటి గుంటల్లో చుక్కా నీరు కనిపించడం లేదు. దీంతో అందుబాటులో జింకలకు నీటి వనరులు జాడ కనిపించకపోవడంతో నీటి కోసం బయటకు పరుగులు పెట్టే పరిస్థితి ఏర్పడి, పలు జింకలు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. వేసవిలో నేలపట్టు పక్షుల కేంద్రం అధికారులు ట్యాంకర్ల ద్వారా ఖాళీగా ఉన్న నీటి గుంటలో నీటిని నింపి కొంతమేరైనా అందుబాటులో దాహార్తి తీర్చుకునే అవకాశం కల్పించాల్సి ఉంది. కానీ ఒక్క గుంటలో కూడా నీటి జాడ అటు ఉంచి, కనీసం ఆ ప్రాంతంలో నీటి తడి కూడా కనిపించడం లేదు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలు నిరుపయోగంగా, జింకలకు ఉపయోగకరంగా ఉండకపోవడంతో రాబోవు మే నెలలో వేసవి తీవ్రతకు అడవి జంతువులు తల్లడిల్లిపోయే పరిస్థితి రానుంది. అధికారులు ఈ పరిస్థితిని ఎందుకు చెక్క పెట్టలేకపోతున్నారు అన్న ప్రశ్న పర్యాటకుల వైపు నుంచి వినిపిస్తోంది. ఏది ఏమైనా నేలపట్టు పక్షుల కేంద్రం విదేశీ పక్షుల సంరక్షణే కాకుండా, ఈ ప్రాంతంలో సంచరించే పలు రకాల జంతుజాలాల సంరక్షణ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ఆ శాఖధిపతులపైనే ఉంది. నేడు నేలపట్టు పక్షుల కేంద్రం లో ఎదుర్కొంటున్న వేసవి తీవ్రత సమస్యలకు చెక్ పెట్టి, అందుబాటులో దాహార్తి తీర్చుకునే నీటి వనరులను ఏర్పాటుచేసి గుంటల్లో నీటిని నింపి, జింకలు పలు అనారోగ కారణాలకు గురికాకుండా, మృత్యువాత పడకుండా చేపట్టాల్సిన చర్యలు తక్షణం తీసుకోవాలని పరిసర ప్రాంత గ్రామ ప్రజలు తో పాటు, మండల ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి. గోపూజ నిర్వహించారు. అనంతరం పుత్తూరు లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన రామ్మూర్తి వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభంజనం సృష్టించిన బాలికల హై స్కూల్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో మొదటి సంవత్సరం బైపిసిసి, సి ఈ సి మండల స్థాయిలో మొదటి స్థానం, జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో విజయకేతన్య ఎగరవేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బైపీసీలో మండల స్థాయిలో మధుర మీనాక్షి 403 మొదటి స్థానంలో మీనా 389 ద్వితీయ స్థానంలో విజయ బాటిల్ ఎగరేశారు. సీఈ సీలో రోహిత 413, ప్రథమ స్థానం, పావని 231 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఆమె అభినందించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో డయాలసిస్ పేషంట్‌కు ఆర్థిక సహాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నాయనూరు గ్రామంలో రాజా అనే వ్యక్తి డయాలసిస్ చేస్తూ అనారోగ్యంతో బాధ పడ తున్న అతనికి కుప్పం రూరల్ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బలిజ సంఘం ఎప్పుడూ వారి కుటుంబానికీ అండగా ఉంటు ందనీ ఈ సందర్భంగా బలిజ సంఘం నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు డీలర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రాధకృష్ణ,చలపతి, కుంజేగానూరు వెంకటేష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్న దృశ్యం

# ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకం




అధికారులకు సూచనలు ఇస్తున్న జేసీ శ్రీనివాసులు

### చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ పి. శ్రీనివాసులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టర్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ పి. శ్రీనివాసులు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లకు శనివారం నగర పాలక కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఏఆర్వో కమిషనర్ డా. జె అరుణ, ఆర్డీవో చిన్నయ్య, పలమనేరు ఆర్డీవో మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జెసీ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ, కోడ్ అమలు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు రానున్న నెలరోజుల పాటు పూర్తిగా ఎన్నికల విధులపై దృష్టి సారించాలన్నారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాలను ప్రతిరోజు పరిశీలించాలన్నారు. కేంద్రం పరిధిలోని అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకోని కమ్యూనికేషన్ ప్లాన్ ను పక్కాగా అమలు చేయాలన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి? శాంతి భద్రత సమస్యలు, ఈవీఎం సమస్యలు, పోలింగ్ సిబ్బందిని సమన్వయం చేసుకోవడంపై ఉదాహరణలతో వివరించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. పోలింగ్ రోజున సమర్పించాల్సిన రిపోర్టులపై అవగాహన పెంచుకో వాలన్నారు. సెక్టార్ అధికారులు పీవో, ఏపీఓల హ్యాండ్ పుస్తకాలను చదివి అవగాహన పెంచుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్ ఎలా పని చేస్తాయి, వాటిని ఎలా ఆపరేట్ చేయాలి, వాటిని అనుసంధానించే విధానం, తలెత్తే సమస్యలు, వాటిని ఎలా సరి చేయాలి అనే అంశాలను మాస్టర్ ట్రైనర్ సౌందర్ రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు పర్యవేక్షించాల్సిన అంశాలు, సమర్పించాల్సిన రిపోర్టులు, రిసెప్షన్ సెంటర్, రిసీవింగ్ సెంటర్ల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ కథానాయకి దివి

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ కథానాయకి దివి దర్శించుకున్నారు.శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల దివి మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నందమూరి బాలకృష్ణతో ఓ సినిమా చేస్తున్నట్లు తెలిపారు. ఇక పుష్ప-2 సినిమాకోసం అందరూ ఈగర్ గా వెచ్చియునట్లే తాను వేచి ఉన్నానని అన్నారు. హరికథ అనే వెబ్ సిరీస్ చేస్తున్నా న్నారు. లంబసింగి సినిమా ఘన విజయం సాధించడంతో శ్రీవారి దర్శానికి వచ్చినట్లు తెలిపారు. సినీ పరిశ్రమలో పోటీ ఎక్కువగానే ఉందని కష్టపడితే ఆఫర్స్ వస్తాయన్నారు. సినీ పరిశ్రమలోని ఉండాలి ఎదగాలి అంటే చాలా కష్టమని అన్నారు. లక్‌తో పాటుగా దేవుని కృప ఉంటే సినిమాల్లో నిలదొక్కుకోగలమన్నారు.



శ్రీవారిని దర్శించుకున్న దివి

## అరవపాలెం బాలికల జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు



**చిట్టమూరు మేజర్ న్యూస్...**చిట్టమూరు మండలం అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల జూనియర్ కళాశాల) లో ఇంటర్మీడియట్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో సీనియర్ బైపిసికి చెందిన జి వెంకట రమణమ్మ 773 మార్కులు సాధించి మొ దటి స్థానం సాధించగా,ద్వితీయ స్థానంలో ఎం మ మత 695,ఆర్ స్రవంతి 663 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు.జూనియర్ బైపీసీలో కె పూజిత 349 మార్కులు సాధించగా, సీనియర్ బైపీసీ కి చెందిన బిపూజిత 63 9,ఎస్ కె రబియా 631,ఎం రమణమ్మ 630,బి హేమ లత 584 మార్కులు సాధించారు.గత ఏడాది కంటే ఇంటర్లో ఈ సంవత్సరం విద్యార్థుల కృషి,పట్టుదల ఉపాధ్యాయుల రెట్టి ంచిన విద్యా బోధనతో మెరుగైన ఫలితాలు సాధిం చడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి,అభినందించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రధానోపా ధ్యాయు రాలు ఏ ప్రభావతి, ఉపాధ్యాయులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల మెరుగైన ఫలితాల సాధనకు వసతులు ఏర్పాటు చేసిన శ్రీసిటీ అధినేత రవి సన్నారెడ్డికి ఈ సంద ర్భంగా అభినం దనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## బెల్ట్,కూల్ డ్రింక్ షాపుల్లోమద్యం అమ్మితే కఠిన చర్యలు

### వాకాడు సెబ్ సీఐ దేవర శ్రీనివాసులు



**వాకాడు మేజర్ న్యూస్...**వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలోని కోట వాకాడు చిట్టమూరు మండలాల్లో అక్రమంగాకూల్ డ్రింక్ షాపుల్లో,బెల్ట్ షాపు మద్యం అమ్మ కాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు తెలిపారు.శనివారం మండల కేంద్రమైన వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసులు విలేకరులతో మాటాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు బెల్ట్ షాపులు నిర్వర్తి ంచిన, అక్రమంగా మద్యం,డబ్బు పంపిణీ చేసినట్లు తమ దృ ష్టికి వచ్చిన వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టా మని హెచ్చరించారు, ఆయా మండలాల పరిధిలోని సమా చా రం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు, ముఖ్యం గా ఎన్ డి పి ఎల్ నిషేధమని ఎవరైనా అంత రా ష్ట్రాల నుంచి తెచ్చిన , ప్రదేశాలలో దాసి ఉంచిన వా రిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎలక్షన్ ని బంధనలు ఉల్లంఘి ంచిన సమయంలో కూల్ డ్రింక్ షాపులో మద్యం అమ్మిన, సేవించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాను వచ్చి 50 రోజులు అయిందని ఈ 50 రోజుల్లో 44 కేసులు పెట్టడం జరిగిందన్నారు, చేసిన సర్కిల్ పరిధిలో ఏ సమాచారం తెలిసిన వెంటనే తమ మొబైల్ నెంబర్ 9440902514 కు సమాచారం ప్రజలను కోరారు.

## శ్రీకాళహస్తి టీడీపీలోకి వలసలు

### తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి



తెలుగుదేశంలో చేరుతున్న శ్రీకాళహస్తి పట్టణ మహిళలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ – జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది, వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. శ్రీకాళహస్తి పట్టణం,30 వ వార్డు నుంచి రాజేశ్వరి, మునెమ్మ, ఆముద,యం ఆముద,జ్ఞానమ్మ, సుజాతమ్మ, సరస్వతమ్మ, సుబ్బారెడ్డి, నరసింహులు, సాలమ్మ, కృష్ణవేనమ్మ, దేవి, పచ్చమ్మ, రాము శ్రీనివాసులు 40 మంది పార్టీలో చేరారు,పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.ద

## రేపు కార్వేటి నగరానికి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల రాక



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**రాష్ట్ర ఏఐసీసీ అధ్యక్షురాలు షర్మి ల 15న కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు దినకర్ తెలిపారు. ఈ సమావేశానికి గంగాధర్ నెల్లూరు ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి రమేష్ అభిమానులు అధి క సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీఆర్జేసీ స్టేట్ టాపర్గా భరత్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**ఏపీఆర్జేసీ స్టేట్ రెండవటాపర్గా వెదురుకుప్పం మండలం గుంతల చేను గ్రామానికి చెందిన భరత్ నిలిచాడు. శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి సంవత్సరం ఏపీఆర్జేసీ గ్యారంపల్లిలో చదువుతున్న తులసి రామకృష్ణారెడ్డి ల కుమారుడు భరత్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 485 మార్కులు సాధించి స్టేట్ లో రెండవ టాపర్గా, కళాశాలకు టాపర్గా నిలిచాడు. మా రుమూల ప్రాం తంలో పుట్టి టాపర్గా నిలిచిన భరత్ ను పలు వురు అభిన ందించారు.

## అలిపిరి నడక మార్గంలో మోకాళ్ళ మీద కొండకు బయల్దేరిన భక్తుడు శ్రీనివాసులు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమల, మేజర్‌న్యూస్:**శ్రీవారి దర్శనానికి మోకాళ్ళ మీద తిరుమలకు పయనమైన తిరుపతి రూరల్ (మం) పాడిపేట పంచాయతీ, శేషాద్రి నగర్, ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ చెందిన శ్రీనివాసులు .చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని భారీ మెజారిటీతో గెలివాలని మొక్కులు.అలిపిరి వద్దకు చేరుకుని కృతజ్ఞతలు తెలిపిన పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ శ్రీవారి ఆశీస్సులు శ్రీనివాసులకు ఉండాలని ఆకాంక్షించిన పులివర్తి వినీల్ మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమేనన్న భక్తుడు శ్రీనివాసులు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజన్ కలిగిన చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. శ్రీవారి ఆశీస్సులు, మొక్కులు కోసం మోకాళ్ళ మీద తిరుమలకు వెళుతున్నట్లు తెలిపిన శ్రీనివాసులు తెలిపారు.





జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సన్మానిస్తున్న బీజేపీ నేతలు, అసెంబ్లీ ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి అరణి

## పవన్ కళ్యాణ్‌తో బీజేపీ నేతల సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో బిజెపి నాయకులు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. తిరుపతిలో టిడిఆర్ బాండ్లు సమస్యల పైన, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా అనవసరంగా వెచ్చించి దాని ద్వారా అక్రమ పర్సెంటేజ్ లో చైర్మన్ తీసుకోవడం గురించి చర్చించడం, రాష్ట్ర ప్రభుత్వం అధికారులు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న విషయాలను కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిటీ దృష్టికి తీసుకెళ్లడం గురించి చర్చించడం, మత్తుపదార్థాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, భూదందా, రౌడీయిజం వంటివి, ప్రధానంగా దొంగ ఓట్లపై చర్చించడం జరిగింది. దానికి సానుకూలంగా ఇరు పార్టీలు రాబోయేటువంటి ఎన్నికలలో ఇంటింటికి తిరిగి ఈ విషయాలను ప్రజలకు తెలియజేసి ప్రజలను చైతన్యవంతులను చేసి తద్వారా తిరుపతి అసెంబ్లీ ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులును గ్లాసు గుర్తుపై ఓటు వేసి బిజెపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని చర్చించామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఎన్ వి ప్రసాద్, భానుప్రకాష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, అజయ్ కుమార్, వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, జల్లి మధుసూదన్, డాక్టర్ నరేష్, మల్లుకుప్పం శేఖర్, నరేంద్ర కుమార్ రెడ్డి, నాదమునిరెడ్డి, జీవన్ రాయల్, ప్రేమ్ కుమార్, నవీన్ రాయల్, శరత్ కుమార్ పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను తొలగించి.. కారకులపై చర్యలు తీసుకోండి

### - జిల్లా ఎస్పీకి కూటమి నాయకుల ఫిర్యాదు



ఏఎస్పీ వెంకట్రావుకు ఫిర్యాదు చేస్తున్న ఉమ్మడి కూటమి నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తిరుపతి ఓటర్ లిస్టులోని దొంగ ఓట్లను తొలగించి, ప్రధాన సూత్రధారులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు జిల్లా ఎస్పీకి శనివారం ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం చేరుకున్న నాయకులు ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో ఏఎస్ పికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూటమి అధికార వైఎస్ఆర్సిపి ఆగడాలు మితిమీరిపోతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలవలేమని తెలిసి, ముందస్తుగా దొంగ ఓట్లను నమోదు చేశారని విమర్శించారు. తిరుపతి కేంద్రంగా సుమారు 40000 కు పైగా దొంగబట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, తిరుపతి లోక్సభ ఉప ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్లు పోలేని విషయాన్ని వాళ్ళు గుర్తు చేశారు. ఇప్పటికైనా పోలీసులు ఎన్నికల అధికారులు స్పందించి తిరుపతిలో దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు...కరెన్సీ నోట్లు తో వైయస్సార్ కాంగ్రెస్ గెలవాలని చూస్తోంది. 36వేలు ఎపిక్ కార్డులు డౌన్ లోడ్ చేసి దొంగ ఓట్లు వైయస్ఆర్ కాంగ్రెస్ నేతలు తయారు చేశారు.కేంద్ర ఎన్నికల సంఘంకు పురంధరేశ్వరి ఫిర్యాదు చేశారు అని తెలిపారు. దొంగ ఓట్ల కేసులో అధికారుల పాత్ర 20 శాతం 80శాతం పాత్ర వైయస్సార్ కాంగ్రెస్ నేతలదే, దొంగ ఓట్ల కు కారణమైన నేతలపై క్రిమినల్ కేసులు పెట్టాలి. దొంగ ఓట్లపై పూర్తి ఆధారాలు సిఈఓ కు సైతం ఇచ్చాం అన్నారు. అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ వైపు ఉంటే శిక్ష తప్పదు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేసి..రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. దొంగ ఓట్ల ను మరోసారి తనిఖీ చేసి తొలగించాలి, వారం రోజుల్లో దొంగ ఓట్లను తొలగించాలి, దొంగ ఓట్లను ప్రోత్సహించిన నేతలపైనన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల పై ఆధారాలు ఇచ్చినా ఈసీ తుది ఓటర్ల జాబితాలో అలాగే ఉంచారు ఇది సరైనది కాదన్నారు. తిరుపతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎస్పీ, కలెక్టర్‌లు సహకరించాలి, ఏదైనా అనుకొని ఘటనలు జరిగితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. ఫోన్ డేటా తో అసలైన దొంగలను పట్టుకోవచ్చు, టిటిడి చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి పలు అక్రమాలకు పాల్పడుతున్నారు. కరుణాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్, రాజేష్, బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, వరప్రసాద్, అజయ్ కుమార్, టిడిపి నాయకులు నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలోనే అభివృద్ధి సాధ్యం

### - ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం చేన్నసముద్రం, నాయుని చెరువు గ్రామాల్లో గురజాల మోహన్ ప్రజాగళంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గజ మాల వేసి, దుశ్శాలవతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా గురజాల జగన్ మోహన్ ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్య





మంత్రి నారా చంద్రబాబు బాబు ప్రవేశపెట్టనున్న సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించి, స్థానికులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకుని టీడీపీ పార్టీ అధికారం చేపట్టిన ఆరు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేసి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి అయిన దగ్గుమళ్ళ ప్రసాదరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, మాజీ మేయర్ కటారి హేమలత, బిజెపి నాయకురాలు దుర్గా రామకృష్ణ ఇతర టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కన్నుల పండువగా శ్రీ వేణుగోపాలస్వామి

## ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ, కుంబాభిషేకం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పులివర్తి వినీల్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పాకాల మండలం, మొగరాల పంచాయతీ, కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత అంకురార్పణం, వాస్తు హోమం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, నవరత్న, ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోమం, మూలమంత్ర హోమాలు, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. దర్శనానంతరం పులివర్తి వినీల్ ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సభ విజయవంతం చేయండి

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మదనపల్లి రోడ్ లోని ఏవీసీ కళ్యాణ మండపంలో శనివారం పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బివిఎం శివశంకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు సరస్వతి కేఫ్ వద్ద రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి సభను పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట, మండలాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సిపిఎం, సిపిఐ, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, టీ.ఎస్ ఖాదర్ బాషా, పై రోజ్, రవీంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, నాగరాజా, సిపిఎం నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, సిపిఐ నాయకులు చెన్నకేశవులు, సుబ్రహ్మణ్యం, మంజునాథ్, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ జోష్.. సైకిల్‌కు భారీ షాక్ : పాకాలలో వలసల జోరు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ కేడర్ పూర్తి స్థాయిలో వైసీపీ కండువాలు కప్పుకుంటున్నారు. శనివారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పాకాల మండలం.. ఇరంగారిపల్లి పంచాయతీ పరిధిలోని ముద్దులపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాల సభ్యులు వైసిపి కండువాలు కప్పుకున్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా స్వాగతించారు. దీంతో పాకాల మండలంలో వైసీపీ జోష్ మీద అండగా, సైకిల్ కు భారీ షాక్ తగిలినట్లైంది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు ప్రజా సంక్షేమానికి సంకల్పించిన వైసీపీ ప్రభుత్వం, పార్టీ సిద్ధాంతాలు నమ్మి చేరే వారికి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ చేసిన సంక్షేమాభివృద్ధిని, పథకాలను, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా గుణాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. మా భవిష్యత్తు, మాకు భరోసా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అని.., ఆయన అఖండ విజయం మా బాధ్యత అంటూ స్పష్టం చేశారు. టిడిపి నుంచి వైసీపీలో చేరిన వారిలో ముద్దులపల్లి గ్రామస్తులు టిడిపి సీనియర్ ఎస్సీ నాయకుడు ప్రకాష్, మురుగేష్,గణేషు, చిన్న, పవన్, ధనుష్, కార్తీక్, పూర్ణ ప్రసాద్, జగదీష్, విగ్నేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మునీర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు సురేష్, స్థానిక సర్పంచ్ వసంత, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు రాయలసీమ మోహన్, ఇతర నాయకులు నంద, అశోక్, జెసిబి బాబు, ఖాదరవల్లి, రాజు, వార్డు మెంబర్లు తేజ, రవి తదితరులు పాల్గొన్నారు.



## బలిజలు టీడీపీ వైపే : జేఏసీ చైర్మన్ ఏసుదాసు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం టీడీపీ కార్యాలయంలో శనివారం బలిజ జేఏసీ అధ్యక్షుడు వాసురెడ్డి ఏసుదాసు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజలు మొత్తం టీడీపీ వైపే ఉన్నారని, బలిజలను గుర్తించిన పార్టీ టీడీపీ అని, మా అభ్యున్నతికి కృషి చేసిన చంద్రబాబుకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బలిజలు మొత్తం చంద్రబాబు వెంట నడిచి అధికారంలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, బలిజ సంఘం నాయకులు గోపినాథ్, శ్రీ సద్గురు యోగీ నారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్,బెండన కుప్పం వెంకటరమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్‌కి ఘన నివాళి



బీపీ మండల్ విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బీపీ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా శనివారం డిబిఆర్ హాస్పిటల్ రోడ్డు లోని ఆయన విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన గొప్ప సంఘసంస్కర్త బీపీ మండల్ అని బిజెపి సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రమణ్యం యాదవ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

- విజయం విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ శైలజమూర్తి



యూకేజీ విద్యార్థులతో విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జయంత్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులని విజయం విద్యాసంస్థల డైరెక్టర్ శైలజ మూర్తి పేర్కొన్నారు. చిత్తూరు నగరం లోని స్థానిక సుందరరాజపురం నందు గల విజయం బిజినెస్ స్కూల్ నందు యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి శైలజ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జయంత్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కాగా శైలజ మూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులే భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా గొప్ప పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. అనంతరం యూకేజీ విద్యార్థులకు స్నాతకొచ్చు రూమ్ లో భాగంగా విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ జయంత్ పట్టాలను ప్రదానం చేశారు. తదనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ గేయాలు, పద్యాలు, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ దేవి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం వంతం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన సిఎన్ఆర్ విద్యార్థులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న కళాశాల వ్యవస్థాపకుడు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణిత విభాగంలో 1000 మార్కులకు గాను 980 మార్కులతో హరణి మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో జశ్వంతి904 మార్కులతో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను నీతూ రెడ్డి 936 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. జోష్ణ 910 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను నిఖిత 931 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. లహరి 918 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను జీషిత 437 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. యమున 426 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండ్ లోకేష్, ప్రిన్సిపల్ రామచంద్ర, అధ్యాపకులు ప్రశంసించారు.

### మరో నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న అభ్యర్థులు

# ఆర్ఓ ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

- సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మరో నియోజకవర్గంలో ఓటు హక్కు ఉండి ఇక్కడ పోటీ చేసే అభ్యర్థులు అక్కడ ఆర్ఓ ధృవీకణ పత్రాన్ని సమర్పించాలని సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు, అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసింహులు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో కాకుండా మరో నియోజవర్గంలో పోటీ చేయాలంటే ఓటు హక్కు ఉన్నట్టు సంబంధిత ఆర్వో ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉందన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ల పత్రలు దాఖలు చేయవచ్చును అన్నారు. గుర్తింపు పొందిన రాష్ట్ర లేదా జాతీయ పార్టీ అభ్యర్థి కోసం అదే నియోజికవార్గంలో ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుందన్నారు.గుర్తింపు లేని పార్టీ అభ్యర్థి లేదా స్వతంత్రత అభ్యర్థి కోసం అదే నియోజికవార్గంలో పది మంది ఓటర్లు ప్రతిపాదించల్సి ఉన్నట్టు ఆయన వివరించారు. ఎన్నికలకు సంబంధించిన ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థి పేరు మీద వ్యక్తిగత అకౌంట్ తెరవాలన్నారు. ఎస్సీ రిజర్వడ్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు సమయంలో కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ఎస్సీ నియోజకవర్గం సత్యవేడు అసెంబ్లీకి సంబంధించి సెక్యూరిటీ డిపాజిట్ కోసం ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు నామినేషన్‌కు ముందు రోజు చెల్లించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలన్నారు. అందులో అభ్యర్థి వివరాలు, ఆస్తి వివరాలు తదితర వివరాలన్నీ పొందుపరచాలన్నారు. నామినేషన్ దాఖల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోపలకి అభ్యర్థి వెంట కేవలం అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ దాఖలు కార్యాలయం ప్రారంభంలోకి మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ చివరి రోజు అర్ధరాత్రి వరకు బీఫాం సమర్పించుకోవడానికి అనుమతి ఉంటుందన్నారు. అయితే ఏబీ, వ్యక్తుల బీఫాం ఫార్మ విషయంలో ఎవరు ముందుగా నామి నేషన్ దాఖలు చేస్తారో వారిని పరిగణిస్తామన్నారు. నామినేషన్ దాఖలకు అవసరమైన పత్రాలు, దరఖాస్తులు పూరించడానికి అవసరమైన సహకారాన్ని అభ్యర్థులకు అందించడానికి ప్రత్యేకంగా హెల్ప్ డెస్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డిటి రవి చంద్రబాబు, ఎలక్షన్స్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు చందు, టిడిపి దిలీప్, బిజెపి మండలాధ్యక్షుడు ముని ప్రతాప్, సిపిఎం మండల కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురవం బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూమన అభినయ్‌కే ఓటు వేస్తాం

**తిరుపతి, మంగళం, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన బాబు, రామకృష్ణ, బాల మురళి ఆధ్వర్యంలో స్థానిక శెట్టిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కర పత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన కరుణాకర రెడ్డికి ఈ సందర్భంగా శెట్టిపల్లి వాసులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ, మంగళ హారతులిస్తూ, తమ అభిమానాన్ని చాటారు. శెట్టిపల్లిలో వందేళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్న భూ వివాదం... తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కృషి వల్లే పరిష్కారమైందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భూమన అభినయ్ చొరవతో రెవెన్యూ యంత్రాంగం సెక్షన్ 22ఏ ను ఎత్తేయడం జరిగిందని తెలిపారు. తమ ఉజ్వల భవిష్యత్ కు భూమన అభినయ్ బాటలు వేశారని, భూమన అభినయ్ కి ఎంత చేసినా మా రుణం తీరదన్నారు. ఈ ఎన్నికల్లో భూమన అభినయ్ కి ఓట్లు వేసే అవకాశం దక్కిందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, భూమన అభినయ్‌కే ఓట్లు వేస్తామని భూమన సమక్షంలో ముక్తకంఠంతో ప్రకటించారు. భూమన కరుణాకర రెడ్డి వెంట ప్రచార కార్యక్రమంలో పాల్గొని, మద్ధతు పలికారు.ఈ కార్యక్రమం లో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు మట్లి వెంకట రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, బండ్ల చంద్ర శేఖర్ రాయల్, శంకర్, గుణ, రమేష్, వై చెంచయ్య, ఎం చెంచయ్య, రాంబాబు, గురవయ్య, ప్రసాద్, పీ శ్రీదేవి, పార్ధు, వై గంగయ్య, పీడీ మునిరాజా, పీ నాగరాజు, కే కల్యాణ్, అశోక్, మణ్యం మునిరెడ్డి, కేఎమ్ సత్యా, ఆరె అజయ్ కుమార్, తాళ్లూరు ప్రసాద్, వంశీకృష్ణ, నాథముని, వెలకచర్ల గోపాల్ రెడ్డి, బొమ్మగుంట రవి, కంకణాల రమేష్ నాయుడు, మధు పెరుగు బాబు యాదవ్,అరుణ్ కుమార్,బొగ్గుల వెంకటేష్, బత్తల అరుణ్ యాదవ్, చందు రాయల్ పాల్గొన్నారు.



# ఎంతో మంది అవ్వతాతలకు వలంటీర్లే బిడ్డలు

- ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామాలు చేయొద్దు
- టీడీపీ అధికారంలోకి వస్తే రూ.10 వేలు జీతం, గౌరవం దక్కుతుంది
- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎంతో మంది అవ్వతాతలకు వలంటీర్లే బిడ్డలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్‌లోని తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవస్థలో చెడు ఎంత ఉంటుందో మంచి కూడా అంతే ఉంటుందన్నారు. వలంటీర్స్‌ను రాజీనామా చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోసం వలంటీర్లను బలిపశువులు చేస్తున్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే వలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ న్యాయస్థానాన్ని కోరింది. రాజీనామాలు చేయించాలి, ఉద్యోగాలు పోగొట్టాలనే ఉద్దేశం మాత్రం కాదని సుధారెడ్డి స్పష్టం చేశారు. కేవలం వలంటీర్లు ద్వారా ఓటర్లను బెదిరించో, బుజ్జగించో ఓట్లు వేయించుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్, బిఏడ్ చదివిన వాళ్లు కూడా కుటుంబానికి తోడుగా ఉండేందుకు రూ.5 వేలకే విధుల్లో చేరారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాటలు విని రాజీనామా చేయవద్దని హితవు పలికారు. రూ.5 వేల జీతమైన అధికార పార్టీలో ఉన్నారు కాబట్టే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల కంటే గౌరవం దక్కుతుందన్నారు. వాళ్ల ఒత్తిళ్లకు తలొగ్గి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మరోసారి స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10 వేల జీతంతో పాటు గౌరవం ఇస్తుందని భరోసా ఇచ్చారు. దయచేసి వలంటీర్లు రాజీనామాలు చేయవద్దని పులివర్తి కుటుంబం కోరుకుంటుందన్నారు. ఎన్నికల అధికారులు చంద్రగిరికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 6 వేలు గుర్తించారని తెలిపిన పులివర్తి సుధారెడ్డి వాటన్నింటినీ గంపగుత్తగా తన ఖాతాలో వేసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



పులివర్తి సుధారెడ్డి

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం


M. AMULYA
Ht. No. 2419142087
M.P.C - 466/470


M SHARANYA
Ht. No. 2419141478
M.P.C - 466/470


P MOULYA SREE
Ht. No. 2419141467
M.P.C - 466/470


R C HIMAVARSHA REDDY
Ht. No. 2419142134
M.P.C - 466/470


G GREESHMA SREE
Ht. No. 2419121679
M.P.C - 466/470


V. A. GNANESWAR
Ht. No. 2419118777
M.P.C - 466/470


K. VRINDA VYSHNAVI
Ht. No. 2419140780
M.P.C - 466/470


A. REVANTH REDDY
Ht. No. 2419117368
BI.P.C - 435/440


S. CHETHANA
Ht. No. 2419129386
BI.P.C - 435/440

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాటు ఉత్తీర్ణతా శాతాన్ని కూడా నమోదు చేశారని డి.జి.యం. కొండలరావు తెలిపారు. ప్రథమ సంవత్సర యం.పి.సి. విభాగంలో మొత్తం 7 (ఏడుగురు) విద్యార్థులు 470కి 466 మార్కులు, బై.పి.సి. విభాగంలో 2 (ఇద్దరు) విద్యార్థులు 440కి 435 మార్కులు సాధించారని తెలిపారు. మొత్తంగా యం.పి.సి. విభాగంలో 460 మార్కులకు పైగా 281 మంది, బై.పి.సి. విభాగంలో 430కి పైగా 9 మంది సాధించారని, తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను డీన్లు, ప్రిన్సిపాల్స్, కళాశాల సిబ్బంది అభినందించారు.

## వినియోగదారుల హక్కులు బాధ్యతలపై విద్యార్థులకు పోటీలు

**తిరుపతి అర్బన్ మేజర్‌న్యూస్:** జీవకోనలోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, విశ్వం స్కూల్ వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాస్థాయిలో "వినియోగదారుల హక్కులు బాధ్యతలు" అని అంశంపై నిర్వహించిన వ్యాసరచన వ్యక్తిత్వపు పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు, అందజేయడం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు, పి.రాజారెడ్డి, విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్, విశ్వ చందన్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు 'మాట్లాడుతూ 'వినియోగదారుల హక్కులపై అవగాహనతో బాధ్యతగా, నాణ్యతా ప్రమాణాలు ,సేవా లోపాలకు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని, ప్రతి విద్యార్థి చైతన్యవంతులై సమాజాన్ని చైతన్యం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా వినియోగదారులు నష్టపోయినప్పుడు ఐదు లక్షల రూపాయల వరకు ఎలాంటి ఫీజు లేకుండా నష్టపరిహారం పొందే అవకాశం గల వినియోగదారుల కమిషన్ సేవలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన వంతులైన వినియోగదారుడుగా రూపొందాలని "కన్జ్యూమర్ క్లబ్ "ఉద్దేశాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు.



## సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి

**- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం లోని 29,30 వ వార్డులో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## దారిదోపిడీ, చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**- రూ.1.25 లక్షల విలువ చేసే దొంగసొత్తు స్వాధీనం**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రంగనాథపురం తెలుగు గంగ బ్రిడ్జి వద్ద జరిగిన దారిదోపిడీ, మల్లవారి పాలెం టౌన్షిప్ కాలనీలో చోటుచేసుకున్న చోరీ కేసులో నిందితులు కుప్పని వంశీ(21), ఇరుగుళం గ్రామానికి చెందిన నందకుమార్ కుమారుడు సంజయ్(20), విజయపురం మండలం ఆలపాకము గ్రామానికి చెందిన దేవి ప్రియ (19)లను స్థానిక పోలీస్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం సత్యవేడు సబ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన సత్యవేడు ఎస్సై వీరాంజనేయులు, వరదయ్యపాలెం ఎస్సై ప్రతాప్ ఆధ్వర్యంలో నిందితులను, స్వాధీనం చేసుకున్న దొంగ సొత్తును మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాగలాపురం మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఫిబ్రవరి 23వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుంచి శ్రీసిటీకి ద్విచక్ర వాహనంపై బయలుదేరారన్నారు.అదే సమయంలో మార్గ మధ్యలో రంగనాథపురం గ్రామానికి సమీపంలో గంగ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరు వాహనాన్ని అడ్డగించి కత్తితో దాడి చేసి గాయపరిచారన్నారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ స్పృహ కోల్పోయి కిందపడడంతో 1500 రూపాయలు నగదు,మొబైల్ ఫోను లాక్కొని పరారయ్యారు. దీనిపై బాధితుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఎస్ఐలు ఆధ్వర్యంలో పోలీసులు కుప్పారావు,నరేష్, సాయి, మహేష్ తదితరులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలో శనివారం సత్యవేడు పట్టణం ఉలవచేనుకు సమీపంలో నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే సమయంలో 2024 ఏప్రిల్ 10వ తేదీన మల్లవారి పాలెం టౌన్ షిప్ కాలనీలో జరిగిన దొంగతనం సంబంధించి శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందన్నారు. ఈ క్రమంలో నిందితులను విచారించగా రంగనాథపురం సమీపంలో జరిగిన దారిదోపిడి, మల్లవారి పాలెం టౌన్షిప్లో జరిగిన చోరీకి సంబంధించి నిందితుల పాత్ర ఉన్నట్టు విచారణలో తేలింది అన్నారు.ఈ నేపథ్యంలో 1,25,000 విలువ చేసే రెండు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్స్,దారిదోప్పటికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు.కాగా తాగుడుకు, గంజాయికి బానిసలై నిందితుడు గత కొంతకాలంగా దారిదోపిడి, దొంగతనాలకు పాల్పడుతున్నట్టు ఈ సందర్భంగా సిఐ దివాకర్ రెడ్డి వివరించారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరపరిచి రిమాండ్ కు పంపుతున్నామన్నారు.ఈ కేసును చేదించిన పలువురు పోలీసులకు సీఐ దివాకర్ రెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు.

## ఇంటర్‌లో విశ్వసాయి విద్యార్థుల విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలతో విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ఆ కళాశాల ప్రిన్సిపల్ జితేంద్ర ప్రసాద్ తెలిపారు. స్థానిక బైరవ పట్టణంలోని ఆ కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ అధ్యాపక బృందం కలిగి ప్రణాళికాయుత విధానాలు అనుసరించబట్టే విశ్వసాయి కళాశాల మంచి ఫలితాలు సాధిస్తోందని అన్నారు.సీనియర్ ఇంటర్మీడియట్ బై.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను వి. భాసిత 990 మార్కులు, యస్. కె. ఫర్జానా 983, ఐ. గాయత్రీ దేవి 979, ఎ. ప్రశాంత్ 976, 900 మార్కులు పైన 21 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. యం.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను కె. రేష్మిత రెడ్డి 980, టి. అనూష 977, ఎ. తనుశ్రీ 969, ఎ. చిద్విసాయి ప్రవీణ్ 967, బి. సౌజన్య 964, కె. నేత్రానంద్ 961, జి సుజిత 960, 950 మార్కులు పైన 20 మంది, 900 మార్కుల పైన 71 మంది. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.జూనియర్ ఇంటర్మీడియట్ యం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను యు. నవీనా 462, యన్. హర్షవర్ధన్ 462, జి. మేఘనా దేవి 461, పి.వి. రికేష్ 461, ఎ. గోవర్ధన్ రెడ్డి 460, యం. గ్రీష్మ రెడ్డి 460, 450 మార్కులు పైగా 22 మంది, 400 మార్కుల పైన 83 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బై.పి.సి. విభాగంలో 440 మార్కులకు యన్. చేతన 426, మహమ్మద్ ఉమామా 420 మరియు డి. సంజన 419 మార్కులు 400పైగా 8 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ యం.ఇ.సి. విభాగంలో పి. విష్ణు 971 మార్కులను, జూనియర్ యం.ఇ.సి. విభాగములో యస్. రూప 473 మార్కులు సాధించి అగ్రస్థానములో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, టీచింగ్ స్టాఫ్ అభినందిస్తూ ఇకముందు పై చదువులలోను ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## టీడీపీకి ఓటు వేసి నగర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

### ప్రచారంలో గాలి భాను ప్రకాష్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం, మనమంతా ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నగర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని నగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గాలిబాను ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం పుత్తూరు పట్టణంలోని 15 వ వార్డులో, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమితో ఆయన ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఈ సందర్భంగా బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు, ప్రతి నెల ఇంటి వద్దకే రూ .4000 వేలు పింఛన్, గృహలక్ష్మి వంటి పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అంతకుముందు కార్వేటినగరం రోడ్డు లోని బ్రహ్మంగారి గుడి వద్ద పలువురు నాయకులను కలిసి కొంతమంది నాయకులను పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు జీవరత్న నాయుడు షణ్ముఖ రెడ్డి డిఎస్ గణేష్, సిఎస్ఎం శరవణ అండ్ బ్రదర్స్, జలకం సునీల్ కుమార్, బిజెపి నాయకులు కనుములూరు హరి, జనసేన నాయకులు మెరుపుల మహేష్, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పుత్తూరు పట్టణం 15 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గాలి భాను ప్రకాష్

# మన తెలుగును మనం కాపాడుకుందాం

## - తెలుగు భాషా పరిరక్షకుడు సావెం. రమేష్ పిలుపు

భాషే జాతికి ప్రాణమని, అలాంటి మన తెలుగు భాషను మనం కాపాడుకుని భావితరాలకు అందించి తెలుగభాషా మాధుర్యాన్ని పరిమళింపు చేసేందుకు మనం కారోన్ముకులు కావాలని తెలుగు భాషా పరిరక్షకుడు సావెం: రమేష్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషోద్యమ సమితి 20వ వార్షికోత్సవం వేడుకలను సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి అధ్యక్షతన శనివారం ఓ ప్రైవేటు హెూటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషా పరిరక్షకుడు సావెం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సమితి వార్షికోత్సవాలను ప్రారంభించి ప్రసంగించారు. పొరుగు రాష్ట్రాల వారు వారి భాషలను ప్రేమించినట్లు, అభివృద్ధి చేస్తున్నట్లు తెలుగు వారిగా మన భాషను మనచి గౌరవించుకోక పోవడం దౌర్భాగ్యమన్నారు. మన తెలుగు భాషను మనం గౌరవించుకొని పరిరక్షించుకోవడం. బాధ్యత అని, ఆదశగా భాషోద్యమ కారులు ముందుకు సాగుతూ భాషా చైతన్య కరదీపికులుగా తెలుగు భాష వెలుగులను విస్తరింపజేయాలని కోరారు. మరో అతిథిగా విచ్చేసిన మలేషియా దేశంలోని తెలుగు వారు వెలగ అప్పలనాయుడు మాట్లాడుతూ మలేషియాలో ఉన్న తెలుగు వారందరి పిల్లలకు తాము తెలుగు నేర్పిస్తున్నామన్నారు. అక్కడి ప్రభుత్వం సహకారం అందించడంతో ఎందరో పిల్లలకు భవితను ఇచ్చామన్నారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు గంగవరం శ్రీదేవి, టెంకాలయ దామోదరం మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కర్తవ్యంగా సమితి గత 20 ఏళ్లుగా భాషాభివృద్ధి కోసం అనేక నిరసనలు, దీక్షతు, ధర్నాలు.. ఉద్యమాలు చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాష కోసం తిరుపతి వేదికగా నిరంతరం శ్రమించామన్నారు. తెలుగు కభాషా వికాసానికి అనేక రూపాలలో కార్యక్రమాలు చేపడుతూ సమితి తెలుగు భాషా ఔన్నత్యాన్ని, ఖ్యాతిని చాటుతూ భాషోద్యమకారులుగా ముందడుగు వేశామని తెలిపారు. భవిషత్తులోనూ తెలుగు భాషా వికాసానికి తెలుగు భాషోద్యమ సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం తెలుగు భాషోద్యమ నమితి వ్యవస్థాపకుడు పాకం నాగరాజు పర్యవేక్షణలో నిర్వహించిన తెలుగు భాషోద్యమ సమితి సమావేశంలో తెలుగు భాషోద్యమ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపకుడు సాకం నాగరాజు, సభ్యులు తమటం రామచంద్రారెడ్డి, పేరూరు బాలసుబ్రమణ్యం, కసిరెడ్డి లలితమ్మ, కృష్ణవేణి, సుభద్ర, ఆకుల మల్లేశ్వరరావు, కలువగుంట రామమూర్తి, రమేష్, మునిసిద్ధారెడ్డిలతో పాటు సాహితీ సంస్థల 'ప్రతినిధులు గార్లపాటి దామోదర నాయుడు మన్నవ గంగాధర ప్రసాద్, యువశ్రీ మురళి, కథ ఆరచయిత ఆర్సీ.రాజు, ప్రొపెసర్ సుభాషిణి, ప్రొఫెసర్ యువశ్రీ, చిత్రకారిణి కరిణ్కుమారి పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సావెం.రమేష్

**తెలుగు భాషోద్యమ సమితి నూతన కార్యవర్గం...**

తెలుగు భాషాధ్యమ సమితి నూతన గౌరవాధ్య క్షురాలుగా గంగవరం శ్రీదేవి, అధ్యక్షుడుగా డాక్టర్ తమటం, రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల మల్లేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శిగా జి.రమేష్బాబు. ఉపాధ్యక్షురాలుగా డాక్టర్. వి. కృష్ణవేణి, కార్యదర్శిగా పేరూరు బాలసుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులుగా కసిరెడ్డి లలితమ్మ, సుభద్ర, టెంకాలయ నామోదరం మసంగర శశిధర్రాజు, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ మన్యం నరసింహులు, వాకా ప్రసాద్, మునిసిద్ధారెడ్డి, యువశ్రీ మురళిలు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు..





**- తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్**

# ఎమరాల్డ్స్ విద్యార్థికి బెస్ట్ స్పీకర్ అవార్డ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** : కేరళ రాష్ట్రం కొచ్చిన్ లో జరిగిన మరియా ఫిలిప్ ఫ్యూచర్ లీడర్స్ డిబేట్ పోటీలలో తిరుపతి నగరానికి చెందిన ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ బిబిఏ చదువుతున్న కె. విజయ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బెస్ట్ స్పీకర్ అవార్డ్ సాధించి రూ.25000 నగదు బహుమతిని షీల్డ్ సాధించినట్లు కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం తెలియచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎమరాల్డ్స్ సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ మాట్లాడుతూ తమ కళాశాలలోని నాణ్యతతో కూడిన విద్యా ప్రమాణాలకు నిదర్శనమే తమ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో జాషువా భానుకిరణ్, గ్రేస్ వినీల, సుధాకర్, వసుంధర, అమ్మాజి, ప్రిన్సిపల్ జాఫర్ వల్లీ పాల్గొన్నారు.

# టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

## ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** టీడీపీ పాలనలోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యమని టీడీపీ జన సేన బిజెపి ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు నగరంలోని స్థానిక గూళింగ్స్ పేట వద్ద గల ముస్లీం మైనార్టీ సీనియర్ నాయకులు షంషీర్ ను వారి స్వగృహం నందు జీజేయం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం సీనియర్ నాయకులు షంషీర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరచల పాలనపై విసిగిపోయామని, సంక్షేమం అభివృద్ధి రెంటినీ సామర్థ్యం గా ముందుకు తీసుకెళ్లగల నాయకుడు రాష్ట్రానికి అవసరమని, ఇందులో భాగంగానే అనుభవజ్ఞుడు పరిపాలనా దక్షత గల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఇందులో భాగంగా టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ కు మైనారిటీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.


మైనారిటీ సీనియర్ నాయకులు షంషీర్ను వారి స్వగృహంలో కలిసి సన్మానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో తిరుపతి జిల్లా కలెక్టర్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను తిరుపతి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఐఏఎస్ వారి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు, వారికి ఆలయ ఈ ఓ నాగేశ్వరరావు స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ప్రవీణ్ కుమార్ ఐ.ఏ.ఎస్ వారి కుటుంబ సభ్యులను ఆలయ ఈ ఓ నాగేశ్వరరావు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ సతీష్ మల్లి, టెంపుల్స్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, పి.ఆర్.ఓ రవి, నాగభూషణం నాయక్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాళహస్తీశ్వర దర్శించుకున్న పిలుపు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఘనంగా లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** మహతి కళాక్షేత్రంలో శనివారం లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ మాజీ వీసీ డాక్టర్ డి.జమున, పాఠశాల అధినేత కె. రాజ గోపాల్ రెడ్డి, చైర్పర్సన్ ఎం.రమాదేవి, డైరెక్టర్ కేఆర్.శ్వేత హాజరై వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ వీసీ డాక్టర్ డి.జమున మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష కృషి చేస్తూ ఎందరో విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేయడం అభినందనీయమన్నా. సృజనాత్మకతతో కూడిన విద్యనందిస్తూ పాఠశాలను సమర్థవంతంగా నిర్వహి ంచడం సంతోషకరమన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన మంచి విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి సేవ చేయాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ కేఆర్. శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలతో కొంత సమయాన్ని కేటాయించి వారిలో మానవీయ విలువలు, ఆత్మీయతలను పెంపొందించేందుకు దోహదపడాలని కోరారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సరీ నుంచి టెన్త్ విద్యార్థుల వరకు పిల్లలందరూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయ కార్యదర్శి ఎం. శేఖర్రెడ్డి, డైరెక్టర్ సి.అరవిందొడ్డి, ప్రిన్సిపాల్ వై.పద్మశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాలి భాను ప్రకాష్ ను గెలిపించుకుందాం

### మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గెలుపు తోనే అభివృద్ధి సాధ్యమని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంఛార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం రామసముద్రం ఆది ఆంధ్ర వాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనతో అభివృద్ధి ఆమడదూరంలో నిలించిందని, నగరి నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఇక్కడ వారికి ఉపాధి కల్పించే అమరరాజ వంటి సంస్థలు కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని పేర్కొన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరికీ వివరించారు. ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు. మే 13వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి భాను ప్రకాష్ కి సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. టీడీపీ అందించబోయే పథకాల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కరుణ యాదవ్, గాలి గోపీనాథ్, నరేంద్ర చౌదరి, కైలాసం నాయుడు, దామోదరం, సతీష్, శాఖమూరి మహేష్, అడుసుమల్లి హేమంత్, కోటి, నవీన్, కేశవులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పుత్తూరు రూరల్ పరిధిలోని మజ్జిగుంట వద్ద చోటు చేసుకుంది స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా పుత్తూరు మండలం తణుకు పంచాయతీలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(60), నరసింహులమందడి ఇద్దరు కలిసి తిరుపతిలోని రాయల్ చెరువు వద్ద గల పొట్టేళ్ల సంతకు బయలుదేరారు ఈ క్రమంలో తెల్లవారుజామున రోడ్డు పక్కన దాటుకొని నడుస్తున్న సుబ్రహ్మణ్యం గుర్తు తెలియని వాహనం దీంతో సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందాడు ఈ విషయాన్ని నరసింహులు మందడి వారి గ్రామస్తులకు తెలియజేయగా వారు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు వాలను పరిశీలించి నెల్లూరు దగ్గర తడ సమీపంలో కారులు పట్టుకున్నట్లు తెలిపారు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్ మోహన్ తెలిపారు

# ఘనంగా శ్రీహరి మెడికల్ స్టోర్స్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** కరకంబాడి రోడ్డులో మూడు అంతస్థులతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహరి మెడికల్ స్టోర్స్ను శనివారం అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి అమృత హస్తాలతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి మెడికల్ స్టోర్స్ అధినేతలు దేశీ అబ్బూరి, శ్రావణ్ కుమార్రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద సర్జికల్ ఐటమ్స్, మెడిసిన్స్, బేబీ కేర్ విభాగాలలో 20 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని హాస్పిటల్స్ లోని డాక్టర్లు సూచించిన మందులు అతి తక్కువ ధరలకు లభిస్తాయని తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం 24 గంటలు శ్రీహరి మెడికల్ స్టోర్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమైన వారికి అన్ని ప్రాంతాలకు ఉచిత డెలివరీ సౌకర్యం ఉందన్నారు. స్టోర్స్ భవనంలోని క్రింద అంతస్తులో మెడిసిన్స్, మొదటి అంతస్తులో బేబీ కేర్, రెండవ అంతస్తులో సర్జికల్స్, మూడవ అంతస్తులో మెడిసిన్స్, పిల్లలకు అవసరమైన బేబీ ఫుడ్ ప్రొడక్ట్స్, చిన్న పిల్లలు ఆడుకునే ఆటవస్తువులు వాకర్స్, ఊయల, స్ట్రోలర్స్, పిల్లల బర్త్ గిఫ్ట్ వస్తువులు లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 7997996185, 7997996186లను సంప్రదించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సీవోవో డాక్టర్ శ్రీధర్ ముని, డాక్టర్ సునంద్ కుమార్ రెడ్డి, ఇందిర హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం.మమత, రిటైర్డ్ టీటీడీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భీష్మయనాయుడు. నాను కార్డియాక్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వాసుదేవ శెట్టి, మెడిగో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.ప్రవీణ్ కుమార్రెడ్డి, కీరిత మెడికల్ స్టోర్స్ అధినేతలు లోకిరెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు ప్రచారం



**కార్వేటి నగరం, మేజర్న్యూస్:** కార్వేటినగరం మండలంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి వైకాపా అభ్యర్థి కృపాలక్ష్మి నీ అఖండ మెజార్టీతో గెలిపించుటకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. కార్వేటినగరం మండల సిడి కండిగ పంచాయతీలో కోదండరామపురంలో ఎన్నికల ప్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో ఎప్పుడు చేనే అభివృద్ధి దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేశారని, ప్రజలందరికీ ప్రస్తుతములు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో పర్యటించి త్రానుని ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ధనంజయవర్మ ,శేషాద్రి, వెంకటరత్నం సుబ్రహ్మణ%శీ%, ధనంజయ రెడ్డి, లోకనాథరెడ్డి, కుప్పారెడ్డి ,గోపి, జగదీష్, ధనరాజ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ది... ఎంపీపీ ఈశ్వరయ్య



**సోమల,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. శనివారం మండలంలోని కందూరు పంచాయతీ తుడుంవారి పల్లెలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్(ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీని 100 శాతం పూర్తి చేశామన్నారు. ప్రతి ఇంటికి వలంటీర్ల, సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని తెలిపారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకోని పార్టీలు,కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన జగనన్నకు అండగా ఉండి మరోక సారి అవకాశం కల్పిస్తు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషా మసూద్, జిల్లా పార్టీ యూత్ కార్యదర్శి కిరణ్ కుమార్, సచివాలయ కన్వీనర్లు పగడాల శివ కుమార్, అక్తరున్నిసా,నాగేంద్ర రెడ్డి,సీనియర్ నేతలు రాజారెడ్డి, చంద్రశేఖర్ నాయుడు,రామనారాయణ,గాలీ సురేష్ ,మెకానిక్ బాషా,బాస్కర్ నాయుడు,కొలా హరి తదితరులు పాల్గొన్నారు.





# ఆరణి సతీమణి ముమ్మర ప్రచారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

తిరుపతి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆరణి సతీమణి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా శనివారం ప్రకాశం పార్కు, వినాయకసాగర్ లో వాకింగ్ చేస్తున్న వాకర్స్ ఆప్యాయంగా మాట్లాడుతూ ప్రచారం చేశారు. అలాగే గాజు గ్లాసు గుర్తుపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి జనసేనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో, జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ , బెల్లంకొండ పాల్గొన్నారు.

# మలబార్ 50 వేల కోట్లకు మంచి రికార్డు వార్షిక టర్నోవర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బంగారం, వజ్రాలు వంటి ఆభరణాల వ్యాపారాలలో ప్రముఖ సంస్థల్లో ఒక్కటైన మలబార్ గోల్డ్ అంగ్ డైమెండ్స్ రూ.50వేల కోట్లకు మంచి రికార్డు వార్షిక టర్నోవర్ సాధించనట్లు మలబార్ గోల్డ్ అండ్ డైమెండ్ షోరూం హెడ్ రిజీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థను మరింత విస్తరించే భాగంలో రానున్న రోజుల్లో న్యూజిలాండ్, ఈజిప్ట్, బంగ్లాదేశ్తోతో పాటు ఐరోపాలలోని మరికొన్ని ప్రాంతాల్లో అదనంగా కొత్త షోరూంలను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి వచ్చే ఏడాది లోపు 100 కొత్త షోరూంలు ప్రాంభించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈద్వారా అదనంగా 7 వేల మంది ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా వర్క్ ఫోర్స్ను 28,000కి పెంచడం మరో లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అలాగే జార్కాండ్, గోవా, అస్సాం, త్రిపుర, జమ్మూ అండ్ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు మలబార్ ఉనికిని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. ప్రపంచలోనే ఆరవ అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా నిలిచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ డెలాయిట్ గ్లోబల్ ర్యాకింగ్ ఆఫ్ లగ్జరీ ప్రొడెక్ట్స్ 19వ ర్యాంక్ సాధించడమే కాకుండా ఆర్థిక ఏడాదాలో రూ.51.218 కోట్ల వార్షిక రిటైల్ గ్లోబల్ టర్నోవర్తో ఒక మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సేవా కార్యక్రమాల కోసం 234 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలోనే గూడూరు అభివృద్ధి



**గూడూరు, మేజర్న్యూస్:** గూడూరు నియోజకవర్గ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే చోటు చేసుకుందని ఎంఎల్ఏ అభ్యర్థి మేరుగ మురళీధర్ , ఎంపి అభ్యర్థి మద్దెల గురుమూర్తి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గూడూరు పట్టణంలో 500 ద్విచక్ర వాహనాలతోపాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగ మురళీధర్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గతంలో జరిగిన అభివృద్ధికి తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం సంక్షే పథకాలు అందించడంతోపాటు అభివృద్ధిపై దృష్టి పెట్టిందనడానికి ఇక్కడ జరిగిన పనులు నిదర్శనమని పేర్కొన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు రూపు రేఖలు మారాయన్నారు. అదే విధంగా పేద విద్యార్థులకు మెరుగైన విద్య,వైద్యం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘమైన తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా పలు పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు శరవేగంగా నిర్మాణం జరుపుకుని త్వరలో అందుబాబులోకి వస్తాయన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లోనూ జగన్ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తమను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తేనే ఈ అభివృద్ధి కొసాగుతుందని పేర్కొన్నారు. ఎంపి అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను అవహేళన చేసిన తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అవే పథకాలను రెట్టింపు ఇస్తానంటూ మోస పూరిత హామీలు ఇస్తున్నట్లు విమర్శించారు. నాడు సంక్షేమ పథకాలు అమలు చేస్తే శ్రీలంక అవుతుందని పేర్కొన్న చంద్రబాబు ఆయన ఇస్తున్న హామీలు అమలు చేస్తే అమెరికా అవుతుందా అని ప్రశ్నించారు. తిరుపతి జిల్లాను దేశంలోనే అన్ని రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిద ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలో కొనసాగినంత సేపు మేరుగ మురళీధర్, గురుమూర్తిలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలోని టవర్ క్లాక్ నుంచి ప్రాంభమైన బైక్ ర్యాలీ రాజా వీధి సాదుపేట, జిఎస్రాయల్ సెంటర్, కోర్టు సెంటర్ మాళవ్యనగర్, సొసైటీ మీదుగా నిర్వహించారు. ఈ ప్రచార కర్యాక్రమంలో వైసిపి నాయకులు చేవూరు విజయ్మోహన్రెడ్డి, పొణకా దేవసేనమ్మ, ఎద్దల నరేంద్రెడ్డి, ఎల్లసిరి గోపాల్రెడ్డి, బోమిడి శ్రీనివాసులు, నాగులు, మల్లు విజయ్కుమార్రెడ్డి, ఎడ్పీటిసి యామిని, ఎంపిపి గురవయ్య, బాబురెడ్డి, సునీల్, గోపి, సురేంద్రనబాబు, అల్తాఫ్, జిలానీ, అశోక్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**గూడూరురూరల్ మేజర్ న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం గుడూరు పట్టణం లోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న మెప్మా సౌజన్యంతో మై



ఫ్రెండ్స్ అసోసియేషన్ నందు రైల్వే అధికారి అరేటి వెంకటేశ్వర్లు సతీమణి సునీత జన్మదినం సందర్భంగా అన్న దానా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా : నెలవల

- నంది మాల,సియన్ పేటలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ప్రచారం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెలవల, ఎద్దల

**పెళ్లకూరు, మేజర్న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా ఆశీర్వదించండి సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలమల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని నంది మాల, చెన్నప్ప నాయుడుపేట నందు ఎన్డీఏ కూటమి అంతా కలిసి ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సులూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శుక్రవారం నాడు వదిలిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని వారు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చదువు రాని వ్యక్తులకు మంత్రి పదవులు ఇస్తే దాని ఫలితం ఇదేవిధంగా ఉంటుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ప్రవేశపెడతామని చెప్పి నిరుద్యోగులకు ఎలాంటి జాబ్ కాలండర్ విడుదల చేయకుండా వారిని అన్యాయం చేశారని వారు మండిపడ్డారు. రాష్ట్రంలోని యువత బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని వారు తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి శాసన సభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా



ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి ,టిడిపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, బిజెపి మండల అధ్యక్షులు గోగుతొట్టు మురళి , జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్ , సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు , ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్ , నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, పేరం మధు నాయుడు, సిద్దలయ్య నాయుడు, వట్టకుండల శేఖర్ నాయుడు ,హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, వేలూరు రమణయ్య, మారాబత్తిన గురవయ్య, పుల్లూరు గురువారెడ్డి, మేక పిల్ల వెంకటేష్ , రాపూరు పరుశురాం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు నియోజకవర్గ ఐ టీడీపీ అధ్యక్షులు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ శ్రేణి ఇంటర్ విద్యార్థినులకు బహుమతులు

**సత్యవేదు, మేజర్న్యూస్:** సత్యవేదు బాబుజూనియర్ కళాశాలలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఇంటర్ విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు.శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 121 మంది పరీక్షలు రాయగా 113 మంది ఉత్తీర్ణులైయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం బాబు జూనియర్ కళాశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ పరంధాం ఆధ్వర్యంలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పలువురు విద్యార్థినులకు అభినందన సభ జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యవేదు సీఐ దివాకర్ రెడ్డి, ఎంఈఓ రవి బహుమతులను పంపిణీ చేశారు.ఇంటర్మీడియట్కు సంబంధించి సీనియర్ ఎంపీసీ గ్రూపులో 976 మార్కులతో ప్రథమ శ్రేణిలో నిలిచిన విద్యార్థి భాను, జూనియర్ బైపీసీలో 435 మార్కులు సాధించిన విద్యార్థి అశ్వితకు సీఐ దివాకర్ రెడ్డి బహుమతులను అందించారు.దీంతోపాటు సీనియర్ ఎంపీసీ చాందిని, బైపిసి సుమిత్ర, సీనియర్ సిబిసి గ్రూపులో అనూష, జూనియర్ ఎంపీసీ విద్యార్థి అక్షయ తదితరులకు ఎంఈఓ రవితో కలిసి సీఐ దివాకర్ రెడ్డి మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు బంగారు బాట కావాలంటే చదువు ముఖ్యమన్నారు. పట్టుదల అంకితభావంతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులువు అన్నారు. ప్రతి విద్యార్థి చదువులో పోటీ తత్వం పెంచుకోవాలన్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం వల్ల ఇటు కళాశాలకు,అటు తల్లిదండ్రులకు గుర్తింపుతో పాటు గౌరవ ప్రతిష్టలు పెరుగుతుందన్నారు. ఎంఈఓ రవి మాట్లాడుతూ కళాశాల చదువుకున్న పలువురు విద్యార్థులు ఇంటర్ పరీక్షలో టాపర్స్గా రావడంపై అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. కళాశాల యాజమాన్యం కూడా సహకరించడం వల్లే ఇది సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పయని, బాలసుబ్రమణ్యం, భాస్కర్,రత్న కుమార్, ప్రసన్న కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ ఫలితాలలో మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

- ఇంటర్ ఫలితాలలో పలమనేరు టాపర్లుగా నిలిచి సత్తా చాటిన మదర్ థెరిసా విద్యార్థులు

**గంగవరం, మేజర్ న్యూస్:** శుక్రవారం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి, రెండవ సంవత్సరంలో రెండింటిలోనూ మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు పలమనేరు టౌన్ టాపర్లుగా నిలిచి తమ సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్ర బాబు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ లో జి. సాయి బృందా ఎం పీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా ఎంపీసీలో కుమారి చేతన, మోహన్లు 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారు. మొదటి సంవత్సరం బైపిసిలో పి ధనలక్ష్మి 433 మార్కులతో కళాశాల టాపర్గా నిలవగా ద్వితీయ సంవత్సరం బైపీసీలో 1000 మార్కులకు 977 మార్కులు సాధించి ఏ. రీతు శ్రీ కూడా కళాశాల టాపర్గా నిలిచినట్లు రవీంద్రబాబు తెలిపారు. మొదటి సంవత్సరం సీఈసీ లో 500 మార్కులకు 481 మార్కులు సాధించి వి.ఎన్. హనియా ఫాతిమా కళాశాల టాపర్ గాను ద్వితీయ సంవత్సరం సీఈసీలో 1000 మార్కులకు 941 మార్కులు సాధించి ఎన్ రజిత కళాశాల టాపర్ గా నిలిచారు. మొదటి సంవత్సరం ఎంఎసిలో 500 మార్కులకు 486 మార్కులు సాధించి గౌసియా ఖాను టౌన్ టాపర్ గాను, ద్వితీయ సంవత్సరం ఎంఈసిలో వెయ్యి మార్కులకు 937 మార్కులతో ఎం రేష్మిత కళాశాల టాపర్ గా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్ర బాబుతో పాటు, కరస్పాండెంట్ ఎం.ఆర్ సునీల్, డైరెక్టర్ డా. రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. దివాకర్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.








## కమనీయం సంగమేశ్వరుడి కళ్యాణం

**కోట, మేజర్ న్యూస్:** గూడలి లో గల కామాక్షి దేవి సమేత స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రచారణల నడుమ స్వామి, అమ్మవారు ఒకటయ్యారు. స్వామివారికి కళ్యాణం జరుగుతున్న సమయంలో పలు జిల్లాల నుంచి యువతి యువకులు ఇక్కడ వివాహాలు చేసుకుని ఒకటయ్యారు. అనంతరం గూడలి పురవీధుల్లో సంగమేశ్వరుడు , కామాక్షి దేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

## నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

### ఆదరించి... ఆశీర్వదించండి జయహో బీసీ సభలో ఆదిమూలం

**పుత్తూరు, మేజర్ న్యూస్ (నాగలాపురం):** సత్తిగాడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ ఉంటానని తనను తమ ఆదరాభిమానాలతో ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలంటే ఆదిమూలం కోరారు శనివారం సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలోని సదాశివపురం గ్రామంలో జయహో బీసీ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామ ప్రజలు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంకు రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పార్టీ ప్రెసిడెంట్ సురేష్ రాజు, సురేష్ సురేష్ యాదవ్ బీసీ వైస్ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాఘవ రాజు, గోపిరెడ్డి, వెంకటేష్, శేఖర్ రెడ్డి, పార్తిబన్, మాజీ ఎంపీపీ మురళి, అన్బు , శిల్పి,దినకర్, %ఎ% సురేష్, నెల్సన్ మండేలా, ఎలుమలై,నాగరాజు,వెలు,కథిక్,జగ్గా,మహేష్,మధన్, ,జనసేన మండల నాయకులు బిజెపి మండల నాయకులు , అభిమానులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.



## ఇంటర్ ఫలితాల్లో "గీతం" కాలేజీ విజయ దుందుభి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక గీతం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జూనియర్ ఎంపీసీలో 463,462,458, 453,453,445 అలాగే 400 మార్కులు పైన 30 మంది విద్యార్థులు విజయం సాధించారు. అదేవిధంగా జూనియర్ బైపీసీలో 428,426,426 మార్కులు,420 మార్కులు ఇద్దరికీ,419 మార్కులు ఇద్దరికీ,418 మార్కులు ఒకరికి వచ్చాయి. జూనియర్ సీఈసీలో 487,460 మార్కులతో పాటు 450 పైగా మార్కులు 15 మందికి వచ్చాయి. ఇదేవిధంగా సీనియర్ ఎంపీసీలో 987,984,981 973 మార్కులు,బైపీసీలో 981,974,973,971 మార్కులతో విజయం సాధించిన ఘనత గీతం జూనియర్ కళాశాలకే దక్కడం సంతోషంగా ఉందని కళాశాల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ బివి. గోపీనాథ్ మరియు అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.ఇంత గొప్ప విజయం సాధించిన విద్యార్థులను వీరు అభినందించారు.



## గెలుపే అంతిమ లక్ష్యంగా పనిచేయాలి

### ఎన్నికల ప్రచారంలో ఆదిమూలం

**పుత్తూరు మేజర్ న్యూస్ (పిచ్చాటూరు) :** సత్తివేడు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలుపే అంతిమ లక్ష్యంగా ఉమ్మడి నాయకులు కార్యకర్తలు పనిచేయాలని ఉమ్మడి అభ్యర్థి కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు శనివారం పిచ్చాటూరు మండలంలోని ఈశాన్యంలో ఉన్న రామగిరి అంకాల పరమేశ్వరి ఆలయంలో పూజలు చేసి టిడిపి ఎన్నికల సెంటిమెంట్ ను ఆచరణలో పెట్టారు. ఈ సందర్భంగా రామగిరి, రెప్పలా పట్టు, అడవి కండ్రిగ, లక్ష్మీ విలాసపురం, కొత్త గొల్లకండ్రిగ, పాత గొల్ల కండ్రిగ, పులింగుంట, అద్దాలమేడ, తులసి కృష్ణాపురం, వెంకటరెడ్డి కండ్రిగలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన ఆదిమూలంకు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం ఏర్పాటు చేసి భ్రమరధం పట్టారు. ప్రచారంలో సూపర్ సెక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు టిడిపికి ఓటు వేసి తనను గెలిపించ్చుకొని సత్తి వడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ ఇలంగోవ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం పద్మనాభ రాజు,పార్లమెంట్ నిర్వహక కార్యదర్శి రవింద్రనాయుడు,దినకర్, జయచంద్రనాయుడు, పద్మనాభం (పద్దు), డి.రమేష్, గోవర్ధన్, ఆనంద్ చిన్న, వాసు, డిల్లీ, నాగరాజు, కరివరధన్, బిజెపి నాయకులు హెంద్రీ, ఆనంద్ నాయుడు ,జనసేన నాయకులు ప్రెమ్ బాబు, మురళిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



పిచ్చాటూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదిమూలం

## ప్రచారంలో స్టెప్పులేసిన నూక తోటి

**పుత్తూరు, మేజర్ న్యూస్ (నాగలాపురం) :** నాగలాపురం మండలంలో ఈరోజు విస్తృతంగా ప్రచారం చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ నాయకులు కార్యకర్తలతో కలిసి స్టెప్పులు వేయడం ఈరోజు ప్రచార కార్యక్రమంలో హైలైట్ గా నిలిచింది. శనివారం నాగలాపురం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటూ మేమంతా సిద్ధమంటూ ఓటర్ల వద్దకు వెళ్లే క్రమంలో తనతో పాటు అడుగులేస్తూ ప్రజల వద్ద వెళుతూ తడిసి ముద్దయినా ఎక్కడ అలసత్వం చూపని జగనన్న సైన్యానికి సలాం.... చేస్తున్నానని ఈ స్థాయిలో వారి ఆత్మవిశ్వాసం ఉండడం అదే స్థాయిలో ప్రజలు స్వాగతం పలికి ఆదరిస్తుండడం, అక్కున చేర్చుకుంటూ ఉండడం చూస్తుంటే జగనన్న పై వారికున్న నమ్మకం ప్రేమ అభిమానాలు .... మరోసారి జగనన్నకు వారికి సేవ చేసే అవకాశం ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగలాపురం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నూక తోటి రాజేష్

## బీసీల వెన్నెముక టిడిపి... బీసీల సంక్షేమం వైసిపి భూటకం

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండలంలోని బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. శనివారం రాయల చెరువు గ్రామపంచాయతీలోని రాయల చెరువు గ్రామంలో జయహో బిసి గర్జన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలే తమ పార్టీకి వెన్నుముక అని తిరుమల రెడ్డి అన్నారు , బీసీ అంటేనే ఒక భరోసా, బిసి అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని పేర్కొన్నారు.బీసీలకు చట్టసభల్లో గౌరవం కలగాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రావాలని చంద్రగిరి నియోజకవర్గం అభ్యర్థి అభివృద్ధి జరగాలంటే పులివర్తి నాని తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్క బీసీ నాయకుడు కూటమి అభ్యర్థి పులవర్తినానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ,నాయకులు జనార్దన్ చౌదరి ,చినబాబు ,ఢిల్లీనాథరెడ్డి , మోహన్ యాదవ్ ,వాసు యాదవ్ ,నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

